రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 242 ఆదివారం14-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# మణిపూర్‌లో ఇక శాంతి, సౌభాగ్యాలు

**చురాచంద్‌పూర్: మణిపూర్‌ను పేరుకు తగ్గట్లుగానే శాంతి, సౌభాగ్యాలకు ప్రతీకగా నిలపాలనేదే తమ ఆలోచన అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. 2023 మే నెలలో తెగల మధ్య సంకుల సమరంతో అతలాకుతలం అయిన ఈ అత్యంత కీలకమైన ఈశాన్య రాష్ట్రంలో ప్రధాని మోడీ ఇక్కడ పర్యటించడం రెండేళ్లలో ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా ఆయన కుకీ తెగలు ఎక్కువగా ఉండే చురాచంద్‌పూర్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఘర్షణలతో తల్లడిల్లిన ఈ నేల సుభిక్షం అయ్యే లక్షంతో తాము ముందుకు సాగుతామని ఈ ప్రాంతీయులకు ఆయన భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం ఇక్కడి ప్రజలతో మమేకం అయ్యి పనిచేస్తుందని తెలిపారు. మణిపూర్ ధైర్యవంతుల నేల. పలు ఆకాంక్షలు , అపార విశ్వాసం సంతరించుకుని ఉన్న భూమి. ఇది అత్యంత సుందరమైన స్థలం, దురదృష్టవశాత్తూ ఇక్కడ నెలకొన్న హింసాగ్ని ఈ ప్రాంతంపై వీడని నీలినీడలను పర్చుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.**

ఇంతకాలం వరకూ ఈ సంక్షుభిత ప్రాంతానికి ప్రధాని మోడీ రాకపోవడంపై రాజకీయంగా ఇతరత్రా కూడా పలు విమర్శలు వెలువడ్డాయి. ఇక్కడి కష్టపడి పనిచేసే పలు తెగల నడుమ ఘర్షణలు నెలకొనడం , కారణం ఏదైనా అందరికీ బాధాకరం . ఈ చీకటి అధ్యాయం తొలిగిపోతుంది. ఈ ప్రాంతంలో వినూత్న ఉషోదయం వెల్లివిరుస్తుందని తాను అపార విశ్వాసంతో చెపుతున్నానని స్థానికుల్లో స్థయిర్యం నెలకొనేలా చేసేందుకు ఆయన యత్నించారు. తమ లక్షం ఒక్కటే మణిపూర్‌ను శాంతియుతం, ప్రగతిమయం చేయడమే అన్నారు. ఇక్కడికి రావడానికి ముందు ప్రధాని మోడీ ఇంఫాల్ , చురాచంద్‌పూర్‌లోని శరణార్థ శిబిరాలను సందర్శించారు. కుకీ , మెయితీ బాధితులతో మాట్లాడారు. తాను ఈ ప్రాంతంలోని సహాయక శిబిరానిలకు వెళ్లి వచ్చానని, బాధితులతో మాట్లాడానని , వారిలో గత చేదు అనుభవం కన్నా ఇకముందు నెలకొనే ప్రశాంతత గురించి ఆశలు నెలకొని ఉన్నాయని



తెలిపారు. వారి కలలను సాకారం చేసి తీరుతామన్నారు.కొండలలో కోనల్లో మణిలాగా ఉన్న ఈశాన్య రత్నం మణిపూర్ ఉజ్వల రీతిలో తిరిగి ప్రకాశించి తీరుతుందని, ఇదే విషయాన్ని తాను శరణార్థులతో చెప్పానని వివరించారు. ఏ ప్రాంతంలో అయినా అభివృద్ధికి శాంతియుత వాతావరణం అత్యవసరం, గడిచిన 11 సంవత్సరాలలో ఈశాన్య ప్రాంతంలో అనేక ఘర్షణలు, వివాదాలకు సరైన పరిష్కారం దక్కేలా చేశామని చెప్పారు. పలు ప్రాంతాల వారు శాంతియుత మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగాలనే తపనతో ఉన్నారని, ఇక్కడ కూడా ఈ భావన నెలకొంటోందని తెలిపారు. ముందు ఘర్షణలను చల్లార్చాలి, తరువాత శాంతికి తద్వారా ప్రగతికి పాటుపడాలనేదే కేంద్ర ప్రభుత్వ సంకల్పం అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని సభికులకు తెలిపారు. ఇటీవలి కాలంలో ఇక్కడ పర్వత ప్రాంతాలు,

మిగతా 2లో



## పది టిఎంసిల నీటిని ఏపి మళ్లీస్తోంది

హైదరాబాద్:ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టు లను పెండింగ్‌లో పెట్టిందని, నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణకు కృష్ణాలో 904 టిఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సిఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహారించడంతో ఏపి ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సిఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా రోజుకు పది టిఎంసిల నీటిని ఏపి మళ్లీస్తుందని, ఇతర బేసిన్‌లకు తరలించుకుపోతోందన్నారు.కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోయిందని, ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ ముందు నివేదించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ నెల 23 నుంచి 25 వరకు ఢిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనున్న నేపథ్యంలో, ట్రైబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను సాధించేందుకు గట్టిగా పట్టుబట్టాలని అధికారులకు సూచించారు.



## సర్‌పై సర్వ హక్కులు మావే కాదనలేరు

న్యూఢిల్లీ : దేశంలో క్రమం తప్పకుండా విరామాల నడుమ ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ (సర్) చేపట్టే అధికారం ఎన్నికల సంఘానికి ఉంది. ఎన్నికల సంఘానికి ఇటువంటి చర్యకు దిగే అధికారం అనేక విధాలుగా సంక్రమించి ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. అత్యున్నత న్యాయస్థానానికి ఈ మేరకు తమ కౌంటర్ అఫిడవిట్‌తో కూడిన ప్రతివాదనను తెలియచేశారు. ఏ ఇతర అధికారిక వ్యవస్థలకు సంబంధం లేకుండా, వాటి పరిధి రాకుండా కూడా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ చేసే అధికారం సంతరించుకుని ఉన్నామని ఈ వాదనలో

మిగతా 2లో

## ఆయుర్వేద పద్ధతులను, యోగాను అణచి వేసే కుట్ర:మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్:ప్రస్తుతం బహుళజాతి కంపెనీలు, అలోపతి మందుల కంపెనీలు ఆయుర్వేద వైద్య పద్ధతులను, యోగాను అణచి వేసే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. యూసుఫ్‌గుడాలోని ఎన్ఐఎంఎస్ఎంఇ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ ఆయుర్వేదానికి వ్యతిరేకంగా ప్రపంచంలో ఒక లాబీ పని చేస్తున్నదని, ఈ లాబీని తట్టుకుని ఆయుర్వేదానికి ప్రాధాన్యత నివ్వాలంటే మనం సమర్థవంతంగా పని చేస్తూ తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాందేవ్ బాబా వంటి వారు కొన్ని మందులు తీసుకుని వస్తే, దానిపై సుప్రీం కోర్టులో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.ఇటువంటి

మిగతా 2లో



## అవసరమైతే ఆబ్కారీకి ఆయుధాలు

హైదరాబాద్:అవసరమైతే ఎక్సైజ్ శాఖకు ఆయుధాలిస్తామ ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తమకు ప్రజల ప్రా ణాలే ముఖ్యమని గంజాయి, డ్రగ్స్, నాటుసారా వంటి నేరాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి జూపల్లి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయధాలు అ ప్పగించే అంశంలో నిబంధనలు ఏం చెబుతున్నాయి? దీనికి ఉన్న అడ్డంకులు ఏమిటీ? ఇతర రాష్ట్రాల్లో ఎక్కడైనా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆయుధాలు అప్పగించారా? దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు ఆయన సూచించారు.గంజాయితో పాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణాపై ఫోకస్ పెట్టాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచే పరిశ్రమల్లో తనిఖీలు చేయాలని మంత్రి సూచించారు. ఫాంహౌస్ లపై కూడా ప్రత్యేక నిఘా పెట్టాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. ఒకే లైసెన్స్‌పై ఎక్కువ బార్లు

మిగతా 2లో




## మహిళలు, చిన్నారుల భద్రతకు త్వరలో నూతన విధానం

హైదరాబాద్: ఈ నెల 22న మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ఉన్నతాధికారులతో మహిళా సదస్సు నిర్వహించి వారి అభిప్రాయాల ఆధారంగా కొత్త మహిళా భద్రతా విధానాన్ని తీసుకురాబోతున్నామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. ముఖ్యంగా చిన్నారుల రక్షణను తమ ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు. పిల్లలు అంటే మన భవిష్యత్తు అని, వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణగా మంత్రి పేర్కొన్నారు. నగరంలోని ఒక హెూటల్ ప్రాంగణంలో సిఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాసూమ్ సమిట్ 10వ వార్షికోత్సవానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి చిన్నారుల భద్రత, మహిళల రక్షణ, పోషకాహారం, మహిళా సాధికారత వంటి అంశాలపై ప్రసంగించారు. డీ.జీ. శికా గోయల్, సిఐఐ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ చైర్మన్ శివప్రసాద్ రెడ్డి, మాసూమ్ యంగ్ ఇండియన్స్ చైర్ జోష్నా సింగ్ అగర్వాల్, యంగ్ ఇండియన్స్ నేషనల్ చైర్మన్ తరంగ్ ఖురానా, మాసూమ్ కోచ్ భవిన్ పాండ్యా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పసి హృదయాల్లో నాటుకుపోయే భావనలే వారి జీవితాన్ని నిర్దేశిస్తాయని అన్నారు. చిన్నారి గాయపడితే ఆ గాయం జీవితాంతం వెంటాడుతుందని అన్నారు. అందుకే పిల్లలు నిర్భయంగా,

మిగతా 2లో

## పాక్‌లో రెండు ఎన్‌కౌంటర్లు.. 12మంది సైనికులు, 35మంది ఉగ్రవాదులు మృతి



2



## ఉపపోరు తప్పదు

హైదరాబాద్: రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జోస్యం చెప్పారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన భా రీ బహిరంగ సభలో గద్వాల మాజీ మున్సిపల్ చై ర్మన్ బిఎస్ కేశవ్‌తో పాటు పది మంది మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జడ్పిటిసిలు పెద్ద సం ఖ్యలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సం దర్భంగా కెటిఆర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ బిఎస్ కేశవ్, మాజీ జడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంత రం ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ ..బిఆర్ఎస్ తరఫున పోటీ చేసి, గెలిచి, పార్టీ మారిన ఆ పది మంది ఎంఎల్ఎల భరతం పట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సిఎం రేవంత్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటేవారి దగ్గర రాజీనామా చేయించాలని సవా ల్ చేశారు. గద్వాల ఎంఎల్ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎంపి ఎన్నికల సమయంలో తనను కాంగ్రెస్ లో చేరమని ఒత్తిడి చేస్తున్నారని, కానీ రైలు కింద తలకాయ పెట్టి చనిపోతానే తప్ప ఆ పార్టీలో చేరే ముచ్చట లేదని చెప్పి.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సం కన ఎక్కి సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని మం డిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలే, రూ.4000 పెన్షన్ ఇవ్వలే, ఆడ బిడ్డలకు రూ.2,500 ఇవ్వలే, షాదీముబారక్, కళ్యాణలక్ష్మికి తులం బంగారు

మిగతా 2లో

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం14 సెప్టెంబర్ 2025

# చట్టబద్ధతలేని ,సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న లంబాడి సోదరులను .ఎస్టి హోదా నుండి తొలగించాలి.





తొలి సమయం, ఆళ్లపల్లిసెప్టెంబర్, 13.ఎస్టి జాబిత నుండి లంబాడీ ల ను తొలకింగించాలి. ఇవాళ అవగాహనా లేకుండా సత్యదూరమైన మాటల తో సమాజన్ని తప్పు దొవ పట్టిస్తున్నారు కొంత మంది లంబాడీ సోదరులు.మా 9 తెగలు ఆదివాసీ సమాజం సుమారు ఒక దశబ్ద కాలం నుండి ఒకే ఒక్క డిమాండ్ తో చట్ట బద్ధత లేని లంబాడీ లను ఎస్టి హోదా నుండి తొలగించడం ఆర్టికల్ 342 గుర్తింపు లేని "లంబాడీ " సోదరులు మేము నిజాం ప్రభుత్వం లో మూడు లక్షలు అని సీతారామ్ నాయక్ అంటున్నాడు నాలుగు లక్షలు అని బెల్లయా నాయక్ అంటున్నారు మీకు అవగాహనా, సోయి ఉందా అవగాహన ఉంటే నేను ఈ సందర్భంగా అడుగుతున్న రిజర్వేషన్ అమలులో ఉందా రాజ్యాంగం అమలులో ఉన్నదా అని . రాజ్యాంగం 1950 లు అమలు లో కి వచ్చినప్పుడు ని సోషల్ స్టేటస్ ఏంటి. నిజాం ప్రభుత్వం ఉన్నది భారత ప్రభుత్వం తో ప్రత్యూత్తరాలు లేవు అని బెల్లయా నాయక్ అంటున్నాడు అలాంటప్పుడు మేము మా ఆదివాసీ 9 తెగల కు 1950 లో ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టి గుర్తింపు ఉన్నపుడు నువ్వు ఎక్కడున్నావ్. మీ సోషల్ స్టేటస్ ఏంటి. మీ ఒక్కరి కె రాకపోకలు భారత ప్రభుత్వం తో లెవా. సీతారామ్ నాయాక్ అంటున్నాడు భారత పార్లమెంట్ "లక్కీసా బంజారా" అనే ప్రాంతం లోనే ఉన్నది అది నిరూపిస్త అంటున్నవ్ మేము ఈ దేశ పౌరులం అని. అవును అది నిజమే ముమ్మాటికీ మేము మా ఆదివాసీ సమాజం నమ్ముతున్నాం ఎందుకంటే నువ్వు అలాంటి "పారిశ్రామికంగా, నాగరికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టణ ప్రాంతం లో ఉన్నావు ఆర్థిక పరుపుష్టి ఉన్నవాడికి ఎస్టి హోదా ఎక్కడి నుండి వచ్చింది. ఎందుకు వచ్చింది? నువ్వు చెప్పకనే చెప్పినవ్ మేము ఆర్థికంగా అభివృద్ధి చెందిన మూలాలు ఉన్న వాళ్ళం అని. అందుకనే 1950 లో ఆర్టికల్ 342 ప్రకారం మిమ్మల్ని ఎస్ టి లిస్ట్ కలపలేదు అది తెలుసుకో సోయిలేని సన్నిసీ రాజకీయ సాలభ్యం కోసం చూస్తున్నావ్

మేము ని లాగా కాదు పట్టనిక రణ, నాగరిక,ఆర్థికంగా అభివృద్ధి చెందిన సమాజానికి దూరంగా షెడ్యూల్ ప్రాంతం లో షెడ్యూల్ ఏరియా లో అట్టడుగునా కుడు, గుడ్డ, లేనటువంటి వాళ్ళం ఈ దేశ మూల వాసులం కనుకనే 1950 లో మేము ఎస్టి లు గా గుర్తించ బడి ఆ రోజు కి ఈ రోజుటికి అడవితో మమేకము జీవిస్తున్నాం షెడ్యూల్ ట్రైబల్ గా ఉన్నా లంబాడీ సోదరుల ను 1976 కేవలం విద్య పరంగా వెనకబడి ఉన్నారనే విద్య ను అందించడం కొరకు జి .వో.ఎం.ఎస్. నం. 109 తీసుకువచ్చింది మీకు డి ఎన్ టి హోదా ఇచ్చిన మాట సమాజానికి తెలియదా దానికి నువ్వు షెడ్యూల్ ట్రైబల్ గా గుర్తింపు ఉంది అంటున్నవ్ " జీవో కు చట్టానికి తేడా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న బెల్లయ్య నాయక్

మేము 90% శాతం ఉన్నాము మమ్మలిని తీస్తే మీకు 3%, 4% వస్తుంది జనాభా ప్రకారం అంటున్నవ్ అయినా సరే భారత రాజ్యాంగం ప్రకారం మాకు ఇచ్చిన రిజర్వేషన్ లో మేము 100% హ్యాపీ గా నే ఉంటాం మా లంబాడీ జనాభా తెలంగాణ లో 40 ఎమ్మెల్యే ల గేలుపు ఓటములు నిర్ణయఇస్తుంది అన్నారు మా ఎస్ టి రిజర్వుషన్ లేకుండా ఒక్క ఎమ్మెల్యే, ఒక ఎంపీ గెలిచారా. చరిత్రలో తెలుసుకోండి మీ లంబాడీ సోదరులు. ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేని మీరు గెలుపు ఓటముల గురించి మాట్లాడితే తెలంగాణ సమాజం నవ్వుకుంటున్నది.

మీకు రాజకీయం గా భయపడే వాడు లేదు మీకు రాజకీయ భిక్ష మేము పెట్టినదే.

మీరు అనుభవిస్తున్న రాజకీయ పదవులు మావి,

మీరు అనిభవిస్తున్న రిజర్వేషన్ మాది .

మీరు చదువుకున్న ఐ టి డి ఎ స్కూల్స్ మావి,

మీరు చేస్తున్న ఉద్యోగాలు మావి,

మీరు అనుభవిస్తూనా షెడ్యూల్ ఏరియా లో భూమి మాది ,ప్రభుత్వ సబ్సిడీ పథకాలు మావిఅందుకనే లంబాడీ సోదరుల ను ఎస్టి హోదా నుండి తొలగించమని డిమాండ్ చేస్తున్నాం ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం లో న్యాయ సమీక్షా జరిపించామని సుప్రీం కోర్టు ను కోరుకున్నాం కానీ నువ్వు మీరు అర్ధ రహితంగా మా మనోభావాలు దెబ్బ తినే లాగా అవగాహన లేకుండా మాటలు మాట్లాడుతున్నావ్. పోరాటాలు మాకు కొత్త కాదు మా హక్కుల కోసం మా ఊళ్ళో మా రాజ్యం కొరకు పోరాటాలు చేసిన చరిత్ర మాది 1000 స "క్రితం సమ్మక్క -సారళమ్మ ల దగ్గర నుండి 100 స"క్రితం కొమురం భీ%ూ

% రాంజీ గోండు వరకు ఇలా చెప్పుకుంటూ పోతే చరిత్రలో లో చాలా ఉన్నాయి కాబట్టి రెచ్చ గొట్టే అనూచిత తోరని మానెయ్యండి లంబాడీ మిత్రులారా.

గుమ్మడి కాయల దొంగ ఎవరు అంటే నెత్తిన గుమ్మడి కాయ పెట్టుకునే నేనే అన్నట్లు దేశ అత్యున్నత న్యాయస్థానం విచారణ జరుపుతుంటే ని దగ్గర ఆధారాలు ఉంటే అక్కడ సమర్పించు న్యాయవిచారణకు సహకరించు అంతే కానీ దానికి రాజకీయ రంగు పూసి సమాజన్ని తప్పుదొవా పట్టిస్తు మేము మా % శతం ఎక్కువ. మీది తక్కువ అనేది సిగ్గు మాలిన చర్య కాబట్టి మీ దగ్గర ఏ ఆధారం ఉన్న మీరు నిజంగా చట్ట ప్రకారం ఉంటే నీకు భయమెందుకు.? మేము ఈ సందర్భంగా మా ఆదివాసీ సమాజం తరుపున తెలంగాణ ప్రభుత్వని, భారత ప్రభుత్వని విచారణ పరదర్శకంగా జరిగే విధంగా సహకరించాలి అని సుప్రీం కోర్ట్ నోటీసు కు సరైన సమాధానం పంపాలి అని కోరుతున్నాము.

## చలో కొత్తగూడెం

## లంబాడీల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ

## లంబాడీల కళా ప్రదర్శన.



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 13.సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ పవార్ నాయక్ మాట్లాడుతూ, 14/09/2025 తారీకు నాడు ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలో లంబాడిల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ లక్ష్మీదేవి పల్లి మార్కెట్ నుండి పోస్టబి ఆఫీస్ వరకు జరిగే ర్యాలీను జయప్రదం చేయాలని కోరుకుంటూ బంజారా ల మీద జరిగే దృశ్య ప్రచారాలను ఎస్టీ జాబితాల నుండి తీసివేయాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు లు సుప్రీం కోర్టులో బజారులను ఎస్టీ జాబితాలను తీసివేయాలని చేస్తున్న వంటి ప్రయత్నా%శీ% కు దాన్ని తిప్పి కొట్టే విధంగా కొత్తగూడెం జిల్లా జె .ఎ.సి ఆధ్వరంలో అన్ని కులాలు ఒక్కటై అన్ని బంజారా జాతి సంఘాలు ఒక్కటై చేస్తున్న లంబాడిల ఆత్మ గౌరవ ప్రదర్శన ర్యాలీ ను యువత ముందు అడుగు వేసి కదలి రావాల్సిన అవసరం మీకు అందరికీ ఉంది గతంలో జీవో నెంబర్ 3 తీసివేస్తే ఎంత ఇబ్బంది పడ్డారో అది మీకు తెలుసు. ఇప్పుడు మనం మౌనంగా ఉంటే మనకు కూడా ఎస్టీ జాబితాల నుండి తొలగించరని ఏమీ లేదు మనం రిజర్వేషన్ కోల్పోతే మన జాతి మనగుడా మన పిల్లల భవిష్యత్తు చాలా కోల్పోవాల్సి వస్తది ఎందుకంటే ఎస్టీ రిజర్వేషన్ లో చదువుకున్న యువతకు జాబులు కోల్పోతారు. గురుకులం ఏకలవ్య, నవోదయ లాంటి స్కూళ్లలో , కాలేజీల్లో చదువులు కోల్పోతారు మళ్లీ మన తరం వెనకబడిపోతుంది .చెప్పకు%శీ%టూ పోతే ఇంకా చాలా ఉన్నాయి ఇప్పటికైనా యువత మేల్కొని ఈ ర్యాలీకి కదిలి రావాల్సిన అవసరం ఉందని మరి మరీ కోరుకుంటు, పిలుపునివ్వడం జరుగుతుంది.

## గిరిజన పాఠశాలలు, హాస్టల్స్ ,వర్కర్లకు పాత పద్ధతిలోని వేతనాలు చెల్లించాలి-ఐ ఎఫ్ టి యు .



తొలి సమయం, కారేపల్లిసెప్టెంబర్, 13. ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని గల శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో దీక్ష మందిరంలో శాంతినగర్ హాస్టల్. కామేపల్లి హాస్టల్. రేడుకాయలపల్లి హాస్టల్ కార్మికులు అందరూ దీక్ష శిబిరంలో 30 మంది కూర్చున్నారు జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈ దీక్ష మందిరంలో అఖిల భారత కార్మిక సంఘం ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు. హాస్టల్లో పనిచేస్తున్న రైల్వే వర్కర్లను పర్మినెంట్ చేయుట జీవో 64 అమ్ములు నిలిపివేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని మరియు పెండింగ్ వేతనాలు చెల్లించాలని గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కామాటి పార్క్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలుగా పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారు కానీ ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు కల్పించారు. దాన్ని ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయి కావున జీవో 64 అమ్ములను నిలిపివేయాలని ఇప్పుడు చెల్లిస్తున్న విధంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్కిలర్ గెజిట్ ప్రకారం వేద విధిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు

**జీవో నెంబర్ 64 తో తగ్గుతున్న వేతనాలు**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 64 ను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ములు చేయుట వలన గిరిజన కార్మిక వేతనాలకు నేలకు 4వేల నుండి 15 వేల వరకు తగ్గుతున్నాయి. ఫలితంగా ఖమ్మం జిల్లాలో ఒక్కొక్క వర్కర్ కు సుమారుగా 45 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపోతున్నారు తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారికి తక్షణమే స్పందించి న్యాయమైన పోరాటం చేస్తున్న హాస్టల్ కార్మికులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మికులు బానోత్ నందియా. మాతృ. గురువమ్మ. పద్మ. శ్రీను. అనంత రాములు. రాధమ్మ. బుజ్జయ్య. స్వరూప. నాగయ్య. కళావతి. బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రణాళికలపై ముఖ్యమైన చర్చలు

## టీపీసీసీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిలు ఝాన్సి రెడ్డి, శ్రీనివాస్, కత్తి వెంకట్ స్వామి



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 13 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రణాళికలపై ముఖ్యమైన చర్చలు నిర్వహించారు. ఈ సమావేశం ఝాన్సి రెడ్డి నివాసంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఇందులో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించే విధానాలు, బూత్ స్థాయి వరకు పార్టీ శ్రేణులను చురుకుగా పనిచేయించే వ్యూహాలు, స్థానిక సమస్యలను ప్రజల ముందు ఉంచడం, అభ్యర్థి బలాన్ని ప్రజలకు వివరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు..అలాగే పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి, ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలనే నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నందున సమిష్టి కృషితో విజయం సాధించగలమని నేతలు నమ్మకాన్ని వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా నేతలు కార్యకర్తలకు హుందాతనంతో పనిచేసి, ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని మరింతగా పెంచాలని పిలుపునిచ్చారు..

## గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు



తొలి సమయం మరిపెడ సెప్టెంబర్ 13 2025మరిపెడ మండలంలో ఎక్సైజ్ శాఖ, టాస్క్ ఫోర్స్ అధికారులు గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి, జరుపుల తండా, మాలోతూ తండా, గుండెపూడి గ్రామాల్లో తనిఖీలు చేసి 23 లీటర్ల సారా, 800లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నారు, ఈ అక్రమనకు సంబంధించిన ఆరుగురు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి-సిపిఐ




తొలి సమయం, వనపర్తిసెప్టెంబర్, 13. వనపర్తి జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలనిసిపిఐ నేతలు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు వనపర్తి ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టమన్నారు. భూమికోసం భుక్తకోసంసం వెట్టి చాకిరి, నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కోసం సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందన్నారు. గ్రామాల్లో ప్రజలను పీడిస్తున్న నిజాం తాబేదారులైన దొరలను తరిమికొట్టి 3000 గ్రామాలను విముక్తం చేసి ఎర్రజెండాలు పాతారన్నారు. 10 లక్షలు ఎకరాల భూమిని పేదలకు పంచారని ఈ పోరాటంలో దొడ్డి కొమరయ్య తో సహా 4,500 మంది అమరులయ్యారన్నారు. నాటి పోరాటానికి సిపిఐ అగ్ర నేతలు రావి నారాయణరెడ్డి, మగ్దుం మైనుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి తదితరులు నాటి పోరాటానికి నాయకత్వం వహించారు అన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి కమ్యూనిస్టులు మాత్రమే వారసులన్నారు. కానీ బిజెపి దాన్ని హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తోందని, నాటి పోరాటంలో వారి పాత్ర ఏమీ లేదని ప్రజలకు వివరించి తిప్పి కొట్టాలన్నారు. బిజెపి అబద్దాలను ప్రజల్లో తీసుకువెళ్లేందుకు, నాటి పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు

వనపర్తి జిల్లాలో ఈనెల 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జరపాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. గ్రామాలకు వెళ్లి నాటి పోరాటా స్ఫూర్తిని ప్రజల్లో రగిలించేందుకు వస్తున్నామని ప్రజలు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సీఎన్ శెట్టి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేకతను ఓటుగా మలుచుకుంటే బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుపు.

**కల్వకుంట్ల తారక రామారావు.**



తెలు సమయం, ఇల్లందుసెప్టెంబర్, 13.హైదరాబాద్ నంది నగర్ నివాసంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ని ఇల్లెందు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ గమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ స్థితి గతులు, కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకత, రైతులు యూరియాకోసం పడుతున్న ఇబ్బందులు, పార్టీ చేస్తున్న పోరాట కార్యక్రమాలు వారికి వివరించటం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపట్ల పోరాట కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ స్పందించాలని వారు సూచించినట్లు రాజేందర్ తెలిపారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం అనుసరించవలసిన వ్యూహాలను కె టి ఆర్ సూచించారని, ప్రజా వ్యతిరేకతను ఓటుగా మలుచుకుంటే బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని తెలిపారని రాజేందర్ తెలిపారు.

దిన పత్రిక తొలి సమయం
ఆదివారం14 సెప్టెంబర్ 2025

## 15 న తాసిల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయండి.



తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 13 : పెన్షన్ దారులకు ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6 వేల రూపాయలు వృద్ధులు వితంతువులు చేనేత గీత కార్మికులకు 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచాలని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 15న జరుగు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మందుల పరుశరాములు మాదిగ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మాస్పీ మండల అధ్యక్షులు దూరు శ్రీ పాల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాదిగ హాజరై మాట్లాడుతూ చేయూత పెన్షన్ పెంపు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత లబ్ధిదారులను పూర్తిగా విస్మరించిందని ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న పెన్షన్ పెంచలేదని పక్క రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే పెన్షన్ పెంచి పెన్షన్ దారులను ఆదుకున్నదని గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి చేయూత పెన్షన్లను పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15న జరుగు తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని వికలాంగులు వృద్ధులు వితంతువులు చేనేత గీత బీడీ కార్మికులు తదితరులు మండలంలోని ప్రతి గ్రామం నుండి తరలివచ్చి తాసిల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ కొమిరె ఉపేందర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దూరు పరశురాములు, కొమిరి యాకయ్య దూరు రమేష్, ఎర్ర గోపాల్ ,రవితదిరు పాల్గొన్నారు

## మహబుబాబాద్ పట్టణంలోని బాలికల సోషల్ వెల్ఫేర్ గురుకులంలో మెనూ ప్రకారం భోజనం అందించాలి.

### ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి



బసుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కి వినతి పత్రం అందజేసినారు మెనూ ప్రకారం భోజనం పెట్టని ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి: ఎస్.ఎఫ్.ఐ డిమాండ్ చేస్తుందనిజిల్లాలోని గురుకులాల పట్ల అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అమీర్ ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు పవన్ ,రాకేష్ జిల్లా నాయకులు వీరెందర్, వంశీ ,అనిల్ , యాకన్న,అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## బంగారం కోసం వృద్ధురాలిని హత్య చేసిన దొంగలు



తొలి సమయం నెల్లికూదూర్ సెప్టెంబర్ 13 2025:నెల్లికుదురు మండల కేంద్రంలో ఒంటరిగా ఉంటున్న మహిళ ఈరగానీ రాధమ్మ 75 సంవత్సరాలు, అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ఆమె మెడలో ఉన్నటువంటి బంగారం గొలుసును దొంగలించడానికి ప్రయత్నం చేసిన ,ఆమె తన బంగారు గొలుసును విడవకుండా, దొంగల కు సహకరించకపోవడం వలన ఆమెను దొంగలు తల మీద బలమైన గాయం చేసి ఇంటి ముందు ఉన్న బావిలో తోసి వేసినారు, వృద్ధురాలు అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి , అంతకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టారు.

## బాణోత్ హట్యాసింగ్ గారి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



తొలి సమయం సెప్టెంబర్ 13 2025సూర్యాపేట జిల్లా,కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన తన సమీప బంధువు బానోతు హట్యాసింగ్ ఇటీవల మరణించగా, నేడు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిఆర్ఎస్ యువజన నాయకులు గుగులోతు శ్రీరాం నాయక్,రఘురామ్,బాణోత్ శారదా, తదితరులు

# ఘనంగా ఎస్ ఎస్ ఆర్ జే ఆర్ట్స్ అండ్ సైన్స్ కమ్మం, "బీఎస్సీ (బి జెడ్ సి) 1988 -91 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం"

**నిర్వహణ స్థలం: హైదరాబాద్ కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్**

**- తర్వాత తరాలైన మన పిల్లలను తల్లి దండ్రులుగా మనం సక్రమ మార్గం లో నిర్మాణాత్మకంగా తీర్చిదిద్ది నప్పుడు మాత్రమే మన సక్సెస్ అయినట్టు**

**ఏసీపీ హరీష్ కుమార్ (కాచిగూడ)**





**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ సెప్టెంబర్ 13:** మనం మధ్య తరగతి నుండి చదువుకొని ఉద్యోగాలు సంపాదించిన మోస్తారు సంపన్నులం, అయినప్పటికి మన పిల్లలను సక్రమమైన మార్గంలో నిర్మాణాత్మకంగా తీర్చి దిద్ది నప్పుడు మాత్రమే సక్సస్ అయిన వాళ్ళుగా పరిగణింపబడతామని అన్నారు, ఏసీపీ హరీష్ కుమార్ అన్నారు. హైదరాబాద్ లోని కాచి గూడ ఏసీపీ హరీష్ కుమార్ మార్గ దర్శనంలో సమన్వయకర్త, టస్మా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బి ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్ లో ఎస్ ఎస్ ఆర్ జె ఆర్ట్స్ అండ్ సైన్స్ ఖమ్మ బి,ఎస్సీ (బి జెడ్ సి ) విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనంలో ఏసీపీ హరీష్ రావు మాట్లాడుతూ.. సకుటుంబ సపరివార సమేతంగా సమ్మేళనాన్ని నిర్వహించడం వలన తల్లి దండ్రుల నుండి పిల్లలు స్ఫూర్తి పొందుతారు అన్నారు. 34 సంవత్సరాల్లో మూడవ సారి సమ్మేళనం జరుపు కోవడం గర్వనీయం అన్నారు. చదువు ఉద్యోగం సంపాదిస్తేనే సంపూర్ణులం అనుకుంటే పొరపాటు అన్నారు, మన బ్యాచ్ లో కొందరికి ఉద్యోగం రాలేదు అయినప్పటికి వారంతా ఒక్కో రంగంలో నిష్ణాతులుగా కెరీర్ నిర్మించుకొని సమాజానికి ఉపయోగ పడుతూ స్ఫూర్తి దాయకంగా నిలిచారు అన్నారు.బ్యాచ్ లో పాల్గొన్న విద్యార్థుల స్థితిగతులు,కష్టపడి చదువుకొని ఎదిగిన విధానాన్ని పేరు పేరునా గుర్తుకు చేసారు.ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ సభ్యులు కృష్ణారెడ్డి, తొలి సమయం దిన పత్రిక ఎడిటర్ వేముల అయోధ్యరామయ్య, పోగుల అనిత (టీచర్) ప్రసూన, , రమేష్, వెంకట్ రెడ్డి, శ్రావణ్, కాళేశ్వర్ రావు, వాసుదేవ రావు, రమేష్ బాబు ఉమామహేశ్వరి, బాలశౌరి రెడ్డి, తదితరులు 25 మెంబర్స్ పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి ఘన సన్మానం చేసారు, ఏసీపీ హిరీష్ దంపతులకు ప్రత్యేకంగా చేసిన సన్మానం లో బ్యాచ్ సభ్యులు సామూహికంగా పాల్గొన్నారు

# భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్, గోయాజ్






**ఇప్పుడు తెలంగాణ, ఖమ్మం లో దాని 14వ స్టోర్‌ను ప్రారంభిస్తోంది.**

**అభినేత్రి మిస్. భాగ్యశ్రీ బోర్స్ చేతుల ద్వారా ప్రారంభించబడింది.**

తొలి సమయం, ఖమ్మంసెప్టెంబర్, 13. గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41కి ప్రముఖ నటీమణి మిస్. భాగ్యశ్రీ బోర్స్ ప్రారంభించారు.ఈ స్టోర్ లగ్జరీ మరియు సంపదకు ప్రతీకగా ఉంది, మీరు ఇక్కడ పొందగల సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది.మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది.మీ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం గోయాజ్ సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు, అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది: ₹1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹50,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది₹50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹25,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది₹25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ₹12,500 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుందిగోయాజ్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గో యాజను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి,భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించండి!

# బిట్ కాయిన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం కేసు నమోదు

**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**




తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 13 2025 సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, తాజాగా మహబూబాబాద్ పట్టణంలో ఒక బాధితుని మొబైల్ కు వాట్సప్ ద్వారా షాది.కామ్ అని మెసేజ్ చేసి మీ డిటైల్స్ కావాలని అడిగినారు, బాధితునికి వివాహమైనదని వారికి తెలిపి వాళ్ళు అడిగిన వివరాలు ఏమి ఇవ్వకుండా ఉన్నాడు, కొన్ని రోజుల తర్వాత అదే వాట్సప్ నెంబర్ నుండి బిట్ కాయిన్ ట్రేడింగ్ గురించి చెప్పి ఇందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయి అని చెప్పి ఒక లింక్ పంపగా అట్టి లింక్ ద్వారా బిట్ కాయిన్ ట్రేడింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకున్నాడు, ఆ తర్వాత వాళ్ళు చెప్పిన విధంగా మొదటగా యాభై వేల రూపాయలు, ఆ తర్వాత ఐదు లక్షల రూపాయలు పంపించగా వాళ్ళు బాధితుని వాలెట్ లో పది లక్షల రూపాయలు ఉన్నట్టు చూపించి నమ్మపలికారు, ఇది నిజమనుకొని నమ్మి పలు దఫాలుగా వాళ్ళు చెప్పినట్లుగా వివిధ అకౌంట్ నంబర్లకు మొత్తం 32,53,447/- రూపాయలు పంపించినాడనీ తర్వాత ఎలాంటి నగదు బాధితుని అకౌంట్లో జమ కాలేదని అట్టి లావాదేవీలు జరిగిన తర్వాత కూడా డబ్బులు జమ చేయకుండా ఇంకా డబ్బులు అడుగుతుండటంతో తాను సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి వెంటనే స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ కి వచ్చి బాధితుడు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

# చైనా, భారత్‌పై సుంకాలు విధించండి! జీ7 దేశాలకు అమెరికా పిలుపు..



జీ7 దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో రష్యాపై ఆంక్షలు పెంచడం, రష్యన్ చమురు కొనుగోలుదారులపై సుంకాలు విధించడం గురించి చర్చ జరిగింది. అమెరికా తన మిత్రదేశాలకు రష్యన్ చమురు దిగుమతిని నిరోధించడానికి ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చింది. ఉక్రెయిన్‌కు ఆర్థిక సహాయం అందించడానికి స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను ఉపయోగించుకునే అంశం కూడా చర్చించారు.రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించేందుకు జీ7 దేశాలు సమావేశం అయ్యాయి. ఈ సమావేశంలో తన మిత్ర దేశాలకు అమెరికా ఒక కీలక పిలుపు ఇచ్చింది. సమావేశంలో ఏడు దేశాల ఆర్థిక మంత్రులు రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించడం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రోత్సహించేందుకు సహాయపడుతున్న దేశాలపై సుంకాలు విధించే అంశంపై తీవ్రంగా చర్చించారు. రష్యన్ చమురు కొనుగోలుదారులపై సుంకాలు విధించాలని అమెరికా సమావేశంలో మిగిలిన దేశాలకు పిలుపునిచ్చింది.ఈ %+%7 సమావేశానికి కెనడా ఆర్థిక మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపైన్ అధ్యక్షత వహించారని రోలింగ్ %+%7 ప్రెసిడెన్సీ అధిపతి కెనడా నుండి ఒక ప్రకటనతో తెలిపారు. ఉక్రెయిన్ రక్షణకు నిధులు సమకూర్చడానికి స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులను ఉపయోగించుకునే చర్చలను వేగవంతం చేయడానికి మంత్రులు అంగీకరించారు. రష్యాపై ఒత్తిడిని పెంచడానికి విస్తృత శ్రేణి ఆర్థిక చర్యలను చర్చించారు, రష్యా యుద్ధ ప్రయత్నాలకు వీలు కల్పించే వాటిపై మరిన్ని ఆంక్షలు, సుంకాలు వంటి వాణిజ్య చర్యలు తీసుకోవడం చర్చ జరిగింది.రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై సుంకాలు విధించడంలో అమెరికాతో చేరాలని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఆర్థిక మంత్రులతో పిలుపునిచ్చారని బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ సమావేశం తరువాత ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముందు రోజు %ఖూ% ట్రెజరీ ప్రతినిధి %+%7, యూరోపియన్ యూనియన్ మిత్రదేశాలకు చైనా, భారత్ నుండి వచ్చే వస్తువులపై సుంకాలు విధించాలని పిలుపునిచ్చారు. తద్వారా రష్యన్ చమురు కొనుగోళ్లను నిలిపివేసేలా ఒత్తిడి తేవచ్చని తెలిపారు.పాక్‌తో యుద్ధాన్ని ఆపానంటాడు..! అందరి సంగతీ తేలుస్తానంటాడు..! ప్రపంచంలో ఎవరూ చేయలేనివెన్నో చేశానంటూ తనకు తానే వీరతాడు వేసుకుంటాడు. తన వ్యవహారశైలితో సెటైర్లకీ సెంటర్ పాయింటవుతున్న ట్రంప్.. మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. ట్రంప్-పుష్ప స్టైల్ అంటూ ట్రెండ్ అవుతున్నారు. ఇప్పుడిదే డైలాగ్‌ను ఖతార్‌కు వినిపిస్తున్నారు ట్రంప్. ఇజ్రాయెల్ దాడి గురించి ఖతార్‌కు పది నిమిషాల ఆలస్యంగా చెప్పి గేమ్ ప్లే చేశారు.హమాస్ తిరుగుబాటుదారులే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు దిగింది. ఈ దాడికి సంబంధించి అమెరికాకు సమాచారం ఉన్నప్పటికీ.. ఖతార్‌కు ఆ విషయం చెప్పడంలో ఆలస్యం చేసింది. దాంతో ట్రంప్ డబుల్ గేమ్ ఆడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇజ్రాయెల్ చేసిన ఈ దాడిలో హమాస్ కీలక నేత ఖలీల్ అల్-హయ్యా కుమారుడితో సహా ఆరుగురు మృతి చెందారు. దాడి గురించి అమెరికాకు ముందే సమాచారం ఇచ్చామని టెల్‌అవీవ్ చెప్పింది. అమెరికా కూడా ఆ విషయాన్ని అంగీకరిస్తూనే.. దాడి గురించి తాము వెంటనే ఖతార్‌కు సమాచారం ఇచ్చామని సమాధానమిస్తోంది. అయితే దాడులు మొదలైన 10 నిమిషాల తర్వాత అమెరికా నుంచి తమకు కాల్ వచ్చిందని ఆ దేశ విదేశాంగ శాఖ అధికారి తెలిపారు. పేలుళ్లు జరుగుతుండగా అమెరికా అధికారి ఒకరు ఫోన్ చేశారని వెల్లడించారు. దాంతో ట్రంప్ తమ దగ్గర దాడి గురించి సమాచారం ఉన్నా ఖతార్‌కు ఎందుకు చేరవేయలేదని సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల మిత్రదేశాలతో ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. మిత్ర దేశమంటూనే భారత్‌పై భారీ సుంకాల మోత మోగించారు. ఇప్పుడు ఖతార్‌కు కూడా ట్రంప్ నుంచి అలాంటి చేదు అనుభవం ఎదురైంది. కాగా అమెరికా- ఖతార్‌ల మధ్య బంధం ఇటీవల బలపడింది. ఆ దేశ పాలకుల నుంచి ట్రంప్ విలాసవంతమైన విమానాన్ని బహుమతిగా అందుకున్నారు. ఖతార్ పర్యటనలో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో అమెరికా మిత్రదేశం ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడమనేది చర్చనీయాంశమైంది.

## రతన్ టాటా 83 ఏళ్ల వయస్సులో ఒంటరిగా 150 కి.మీ ప్రయాణం.. ఎందుకో తెలిస్తే అవాక్కవాల్సిందే!



: ఏ సమయంలోనైనా కంపెనీ ఉద్యోగుల పట్ల రతన్ టాటాకు ఉన్న బాధ్యత స్పష్టంగా కనిపించింది. టాటా సన్స్, రతన్ టాటా ఉద్యోగ పదవీకాలం ముగిసిన తర్వాత కూడా కంపెనీ ఉద్యోగుల పట్ల వారి నిబద్ధత చెక్కుచెదరకుండా ఉంది. అలాగే..

అది 2021 జనవరి. అప్పుడు రతన్ టాటాకు 83 ఏళ్లు. ఆ సమయంలో రతన్ టాటా ఎవ్వరికి తెలియకుండా ఒంటరిగా ముంబై నుండి పూణేకు దాదాపు 150 కి.మీ ప్రయాణించారు. వ్యాపారం కోసమో లేదా అత్యవసర సమావేశం కోసమో కాదు. అనారోగ్యంతో ఉన్న టాటా గ్రూప్ మాజీ ఉద్యోగిని వ్యక్తిగతంగా కలవడమే ఆయన ఏకైక ఉద్దేశ్యం.ఆయనే టాటా గ్రూప్ మాజీ ఉద్యోగి యోగేష్ దేశాయ్. ఆయన టాటా గ్రూప్‌తో దాదాపు 25 సంవత్సరాలుగా అనుబంధం కలిగి ఉన్నారు. అనారోగ్యం కారణంగా యోగేష్ 2019 నుండి మంచం మీద ఉన్నారు. అనారోగ్యంతో ఉన్న యోగేష్ దేశాయ్‌ను చూసుకోవడానికి రతన్ టాటా పూణే వెళ్లారు. అయితే ఈ సంఘటనకు సంబంధించిన సమాచారం ఎక్కడా ప్రచారం చేయలేదు. రతన్ టాటా ప్రచారకర్త కాదు. కాబట్టి ఈ పర్యటనలో ఆయనతో పాటు మీడియా, కెమెరాలు లేదా భద్రతా గార్డులు ఎవరూ లేరు. పూణేలోని ఫ్రెండ్స్ కాలనీలోని యోగేష్ ఇంటికి రతన్ టాటా ఎవ్వరికి తెలియకుండా చేరుకున్నారు. అక్కడ ఆయన తన మాజీ సహోద్యోగి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. యోగేష్, అతని కుటుంబంతో కొంత సమయం గడిపిన తర్వాత రతన్ టాటా ముంబైకి తిరిగి వచ్చారు.టాటా గ్రూప్ లేదా రతన్ టాటా ఈ పర్యటన గురించి ఎక్కడా ప్రచారం చేయలేదు. తరువాత, యోగేష్ దేశాయ్ పరిచయస్తుడు ఈ సంఘటన వివరాలను సోషల్ మీడియాలో పంచుకున్నాడు.ఏ సమయంలోనైనా కంపెనీ ఉద్యోగుల పట్ల రతన్ టాటాకు ఉన్న బాధ్యత స్పష్టంగా కనిపించింది. టాటా సన్స్, రతన్ టాటా ఉద్యోగ పదవీకాలం ముగిసిన తర్వాత కూడా కంపెనీ ఉద్యోగుల పట్ల వారి నిబద్ధత చెక్కుచెదరకుండా ఉంది.

# ఉస్మానియా యూనివర్సిటీ లో నేడే ఆదివాసీ జాక్ స్టీరింగ్ కమిటీ నిర్మాణం

**ఓయూ లో స్టీరింగ్ కమిటీ నిర్మాణం లో పాల్గొనాలి అనే పిలుపు లో భాగంగా కొత్తగూడేం -గాంధీనర్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన ఆదివాసి శ్రేణులు..**

**సుప్రీం కోర్టులో కేసు వేసిన ప్రజాప్రతినిధులకు ప్రతి ఆదివాసి అండగా ఉండాలి**

**ప్రతి ఆదివాసి గూడెంలలో ఆదివాసీలను చైతన్యం చేసి ఉద్యమంలో భాగస్వాములను చేయాలి**

**ఆదివాసీ 9 తెగల సమన్వయకర్తచుంచు రామకృష్ణ**





తొలి సమయం కొత్తగూడెం 13: శనివారం కొత్తగూడెం మండలం లోని గాంధీనగర్ లో ఆదివాసీ సంఘాల ఐక్య కార్య చరణ కమిటీ ( జాక్ ) ఉమ్మడి కొత్తగూడెం మండలం లో అన్ని ఆదివాసీ సంఘాలు ( తుడుం దెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన, ఆదివాసీ నిరుద్యోగ సంఘం,) ఆదివాసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆదివాసీ గూడా ల దొర పటేళ్ళు, యువకులు, మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు

ఈ సమావేశానికి ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త శ్రీ చుంచు రామ కృష్ణ హాజరై భవిష్యత్తు లో జరగబోయే ఉద్యమ కార్య చరణ ను వివరించారు డం. ఇందులో భాగంగా లంబాడాలు సుప్రీం కోర్ట్ లో వారి యొక్క నిబద్దత ను నిరూపించుకోవాలి తప్పితే సుప్రీం కోర్ట్ లో కేసు వేసిన మా ప్రజా ప్రతినిధులను అవమాన పరిచే విధంగా సామజిక మధ్య మాలలో అవమాన పరిచే విధంగా పోస్ట్ లు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిప్పులు చేరిగారుఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ క్రింది తీర్మాణాలను ఏక గ్రీవంగ తీర్మానించారు1.ప్రతి ఆదివాసీ గూడెం లలో ఆదివాసీలను చైతన్యం చేసి ఉద్యమం లో భాగస్వాములను చేయాలి అన్నారు2.సుప్రీం కోర్ట్ లో కేసు వేసిన ప్రజా ప్రతినిధులకు ప్రతి ఆదివాసీ అండగా ఉండాలి అని పిలుపు నిచ్చారులంబాడాలు చేస్తున్న అర్ధ%శీ%లేని ఆరోపణలు ఎప్పటికీ అప్పుడు తిప్పికొట్టాలి అన్నారుభవిష్యత్తులో జరగబోయే ఉద్యమానికి ఆదివాసి ప్రజా సంఘాలు ఏకమై ఉద్యమించాలి అన్నారునేడు హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర స్థాయి సమావేశానికి సంఘాల బాధ్యులు హాజరై ఉద్యమ కార్య చరణ కు ఏర్పడబోయే రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అన్నారు పై అంశాలను హాజరైన ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయులు గ్రామాల/గూడెం ల నుండి వచ్చిన రైతులు,విద్యార్థులు యువకులు మరియు మహిళలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది అన్నారు. కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వర్ రావు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ నాయకులు సువర్ణ పాక వెంకట రత్నం, కుంజ నర్సింగ రావు, ఈసం నాగేశ్వరరావు, పూనేం సందీప్ దొర, మల్లెల సారయ్య, ఈసం వెంకన్న, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ దనసరి రాజేష్, %ఖుంజా% నాయకులు ఆగబోయిన ప్రశాంత్, ఈసం రామస్వామి, పెండకట్ల లక్ష్మీ నర్సు ఆదివాసీ సేన నాయకులు కల్తీ నరేష్, నర్సంపేట పట్టణ ఆదివాసి సంఘం ప్రధాన కార్యదర్శి ఈసం నర్సింగ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ ఎల్లయ్య, వివిధ సంఘాల నాయకులు గ్రామాల/గూడెం ల నుండి వచ్చిన ఆదివాసులు ఉద్యోగులు ఉపాధ్యాయులు, విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఏ ఈ డబ్ల్యూ సి ఎ ( ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సంస్కృతిక సేవ సంఘం ) మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వట్టం సాయిలు అధ్యక్షత వహించారు

# నేపాల్ హింస, దహనకాండకు అసలు కారణం ఇదేనా..?



జెన్-జి బ్యానర్ కింద, నిరసనకారులు ఖాట్మండులోని అనేక ప్రాంతాలలో ప్రధాని కేపీ శర్మ ఓలికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనేక చోట్ల దహనకాండ నిర్వహించారు. విదేశాంగ మంత్రిని, ఆయన కుటుంబ సభ్యులను తీవ్రంగా కొట్టారు. అనేక మంది నాయకులు, మంత్రుల ఇళ్లను ధ్వంసం చేసి, నిప్పంటించారు. ప్రధాని ఓలి పరిస్థితిని నియంత్రించలేకపోయారు. చివరికి రాజీనామా చేయక తప్పలేదు.భారతదేశానికి పొరుగున ఉన్న మరో దేశం కూడా అగ్నికి ఆహుతవుతోంది. నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జనం వీధుల్లోకి వచ్చారు. ప్రభుత్వాన్ని గద్దె దించారు. దేశంలో జరిగిన భారీ ప్రభుత్వ వ్యతిరేక నిరసనల దృష్ట్యా, నేపాల్ ప్రధాన మంత్రి కెపి శర్మ ఓలి మంగళవారం (సెప్టెంబర్ 9) తన పదవికి రాజీనామా చేశారు. గత వారం వరకు శాంతియుతంగా అనిపించిన నిర్ణయం కారణంగా, నేపాలీ యువత తిరుగుబాటు చేశారు. అక్కడ రక్తపాత వివాదం ప్రారంభమైంది. ప్రధాన మంత్రి ఓలి రాజీనామా చేయాల్సి వచ్చింది. అన్నింటికంటే, ఓలి ఆ పదవిని విడిచిపెట్టడానికి గల తప్పులు ఏమిటి?

జనరల్ జెడ్ ఆధ్వర్యంలో, నిరసనకారులు రాజధాని ఖాట్మండులోని అనేక ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఓలికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూనే ఉన్నారు. అనేక చోట్ల దహనకాండ కొనసాగింది. నేపాల్ విదేశాంగ మంత్రిని, ఆయన కుటుంబ సభ్యులను తీవ్రంగా కొట్టారు. ఆ కోపం ఎంతగా పెరిగిందంటే, అనేక మంది నాయకులు, మంత్రుల ఇళ్లను ధ్వంసం చేసి, నిప్పంటించారు. తీవ్ర హింస మధ్య, హోం మంత్రి రమేష్ లేఖక్ తన పదవికి రాజీనామా చేశారు. ప్రధాన మంత్రిని రాజీనామాకు జనరల్ జెడ్ 1997-2012 మధ్య జన్మించిన యువకులు పట్టుబట్టారు.

నేపాల్ రాజకీయాల్లో ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలి ఒక పెద్ద పాత్రధారిగా పరిగణిస్తారు. ఆయన నాల్గవసారి నేపాల్ ప్రధానమంత్రి అయ్యారు. నేపాల్‌లో నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరుకుంది. దేశంలో అవినీతి కూడా పెరుగుతోంది. దీనిని నియంత్రించడంలో ఓలి విఫలమయ్యారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఓలి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఆయన ప్రభుత్వం నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్), నేపాలీ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నడుస్తోంది.

కానీ సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిన తర్వాత కూడా ఆయన పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల నియంతృత్వ వైఖరిని అవలంబిస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన కీలక నిర్ణయాలకు కూడా ఆయన తన సహచరులను పెద్దగా సంప్రదించలేదని చెబుతారు. ఓలిని చైనా అనుకూల నాయకుడిగా పరిగణిస్తారు. ఆయన భారతదేశం కంటే చైనాకు దగ్గరగా ఉంటారని భావిస్తారు. చైనా తన దేశంలో పెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధించినట్లే, ఆయన కూడా తన దేశంలో అలాగే చేయాలని ఆయన ప్రయత్నించారు. సోషల్ మీడియాను అరికట్టడం ద్వారా ప్రజల గొంతును అణచివేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు, కానీ సోషల్ మీడియాను నిషేధించాలనే ఆయన నియంతృత్వ, ఏకపక్ష నిర్ణయం ఆయనకు వ్యతిరేకంగా మారింది.

నేపాల్ ఒక భూపరివేష్టిత దేశం. భారతదేశం-చైనా దాని ముఖ్యమైన పొరుగు దేశాలు. ఓలీ భారతదేశ వ్యతిరేకి. గత నెలలో, భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నేపాల్ పర్యటనలో ఉన్నప్పుడు, అతను ఓలిని ఢిల్లీ సందర్శించడానికి ఆహ్వానించారు. ముందుగా ఆయన రావాలని అనుకున్నారని, కానీ తరువాత దానిని రద్దు చేసుకున్నారని చెబుతున్నారు. ఓలి ప్రధానమంత్రిగా నాల్గవసారి పదవీకాలం వివాదాల్లో చిక్కుకుంది. భారతదేశంతో ఆయన సంబంధం ఇంకా చేదుగానే ఉంది. ప్రధాని ఓలి అనవసరమైన జాతీయవాద వైఖరిపై భారతదేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. లిపులేఖ్ సరిహద్దుకు సంబంధించిన అంశంపై ఆయన భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. గత వారం చైనాలోని టియాంజిన్ నగరంలో జరిగిన షాంఘై సహకార సంస్థ (%ూజూ%) శిఖరాగ్ర సమావేశానికి కూడా నేపాల్ ప్రధాని ఓలి హాజరయ్యారు. ముందుగా ఆయన ప్రధాన మంత్రి మోదీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించాలని అనుకున్నారు. కానీ తరువాత ఈ సమావేశం రద్దు చేసుకున్నారు. చైనాతో స్నేహపూర్వక సంబంధాలను ఏర్పరచుకునే ప్రయత్నంలో ఓలి ప్రభుత్వం భారతదేశంతో తన సంబంధాలను చెడగొట్టుకుంటూనే ఉంది. ఓలి ప్రభుత్వంపై భారతదేశం కోపంగా ఉండేలా పరిస్థితి మారిందని చెబుతారు.

నేపాల్‌లో హింస, దహనకాండకు, ప్రస్తుతం ప్రభుత్వం పతనానికి ఓలి బాధ్యత వహించాలి. అది నిషేధించిన అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అమెరికన్ కంపెనీలే కావడం విశేషం. అవన్నీ పెద్ద ప్రభావవంతమైన కంపెనీలు. ఈ ఏకపక్ష నిర్ణయం ద్వారా ఓలి ప్రభుత్వం నేరుగా అమెరికాపై దాడి చేసింది. ప్రభుత్వం పెద్ద సోషల్ మీడియా కంపెనీలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, మెసెంజర్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), స్నాప్‌చాట్‌లను నిషేధించింది.ఈ కంపెనీలన్నీ అమెరికాతో అనుసంధానించి ఉండగా, చైనా కంపెనీలైన టిక్‌టాక్, వీ చాట్, వీబో, లైకీ వంటి యాప్‌లు నేపాల్‌లో కొనసాగాయి. ఈ విధంగా, ఓలి ప్రభుత్వం అమెరికాకు వ్యతిరేకంగా ఉంటూనే చైనాకు మద్దతు ఇస్తోందనే సందేశం ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, మెసెంజర్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు భారతదేశం, ఇతర దేశాల మాదిరిగానే నేపాల్‌లో బాగా ప్రాచుర్యం పొందాయి. నేపాల్ ప్రభుత్వ నిర్ణయంపై యువతరం ఆగ్రహం వ్యక్తం చేసింది.

కేపీ శర్మ ఓలి నేపాల్ ప్రధానమంత్రిగా నాల్గవసారి అయ్యి ఉండవచ్చు, కానీ యువ తరానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం తనపై ఎదురుదెబ్బ తగులుతుందని ఆయన గ్రహించలేకపోయారు. గత వారం, పీఎం ఓలి సోషల్ మీడియాను నిషేధించాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆయన జనరల్-జెడ్ అంటే యువ తరంతో మాట్లాడలేదు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లోకి వచ్చినప్పుడు, ఖాట్మండు తోపాటు నేపాల్ అంతటా నిరసనలు తీవ్రమయ్యాయి. ప్రభుత్వం నిరసనకారులపై కాల్పులు జరపాలని ఆదేశాలు జారీ చేసింది.

ఇదిలావుంటే, సోమవారం జరిగిన కాల్పుల సంఘటనలో 19 మంది మరణించగా, 350 మందికి పైగా గాయపడ్డారు. విద్యార్థులు నాయకత్వం వహిస్తున్న నిరసనలలో సామాన్య ప్రజల కోపం కనిపిస్తుంది. కర్ఫ్యూ, భద్రతా దళాలను భారీగా మోహరించినప్పటికీ నిరసనకారులు రాజధాని ఖాట్మండు సహా ఇతర ప్రదేశాలలో భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పుడు నిషేధాన్ని ఎత్తివేసి ఉండవచ్చు,

దిన పత్రిక తొలి సమయం



# ఎడమవైపు నిద్రపోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు..

# తెలిస్తే మీరు కూడా ఇలానే నిద్రపోతారు..

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. ఈరోజు ఎడమవైపు తిరిగి నిద్రపోవడం కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..

భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది. అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది.

ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే దయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

పడుకునే విధానం: ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

ప్రయోజనాలు: గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్ధ పదార్ధలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.





## డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యాలలో అత్యంత ప్రమాదకరమైనది ఏది..? మూడు వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా..

వర్షంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. భారీ వర్షాలు, నీరు నిలిచిపోవడం, వరదలు వంటి పరిస్థితులలో దోమలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వర్షాకాలం, తరువాతి నెలల్లో డెంగ్యూ-మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల రోగులు పెద్ద సంఖ్యలో కనిపిస్తారు. ఇటీవలి నివేదిక ప్రకారం.. జూలై మొదటి 10 రోజులలో ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో డెంగ్యూ రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. డెంగ్యూ-మలేరియా లేదా చికున్‌గున్యా చాలా ప్రమాదకరమైనవి. అలాగే ప్రతి సంవత్సరం వాటి కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే వాటిని నివారించడంపై దృష్టి పెట్టాలి. ఈ మూడు వ్యాధులను అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే వాటిని సమర్థవంతంగా నివారించవచ్చు. ఈ మూడింటికి తేడా ఏమిటో తెలుసుకుందాం..

డెంగ్యూ: డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఈ వైరస్ సోకిన దోమలు పగటిపూట ఎక్కువగా కుడతాయి. అందుకే ఫుల్ స్లీవ్ దుస్తులు ధరించాలని ప్రజలకు సూచిస్తున్నారు వైద్యులు. సాధారణ జ్వరం నుంచి అధికంగా వచ్చే అవకాశాలు. ఫ్లూ వంటి లక్షణాలతో పాటు కొన్ని సందర్భాలలో రక్తస్రావం, రక్తపోటు లెవల్స్ పడిపోవడం, మరణం కూడా సంభవించవచ్చు. డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా తగ్గుతాయి. అతి పెద్ద విషయం ఏమిటంటే, వ్యాధి సోకిన వ్యక్తిని సంప్రదించడం వల్ల డెంగ్యూ జ్వరం రాదు. దీన్ని నివారించడానికి, దోమలను నివారించాలి.మలేరియా: డెంగ్యూ లాంటి మలేరియా కూడా ప్రమాదకరం. ఈ వ్యాధి పరాన్నజీవి వల్ల వస్తుంది. పరాన్నజీవి సోకిన దోమలు కుట్టడం వల్ల మలేరియా సోకుతుంది. మలేరియాలో, అధిక జ్వరం మరియు వణుకు ఇవ్వడం ద్వారా చలిగా అనిపిస్తుంది. మలేరియా కూడా తీవ్రంగా ఉంటుంది. దీని కారణంగా, ఊపిరితిత్తులలో ద్రవం పేరుకుపోతుంది, దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కొన్నిసార్లు మలేరియా కిడ్నీ-కాలేయం కూడా దెబ్బతింటుంది. అయితే, ఈ వ్యాధిని మందులతో నయం చేయవచ్చు.

ఇవి కూడా చదవండి

కారంతో కూడిన ఆహారం తిన్న తర్వాత కడుపు మంటగా ఉందా..? ఇలా చేయండి!

ఆ వయస్సు వారిని వేధిస్తున్న రుతుక్రమ సమస్య.. ఆయుర్వేద చిట్కాలతో దూరం కావాల్సిందే..!

ఈ నాలుగు దయాబెటిస్‌ను అదుపులో ఉంచుతాయి..? ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోండి

చికున్‌గున్యా: చికున్‌గున్యా కూడా దోమల వల్ల వచ్చే వ్యాధి. ఇది చికున్‌గున్యా వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. దీని మొదటి లక్షణాలు జ్వరం, చర్మంపై దద్దుర్లు. జ్వరం అకస్మాత్తుగా వస్తుంది. చాలా వేగంగా ఉంటుంది. దీంతో పాటు కీళ్ల నొప్పులు, తలనొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు కూడా రావచ్చు. చికున్‌గున్యాకు నిర్దిష్ట యాంటీవైరల్ ఔషధం లేదు. దోమల వల్ల వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే దీనిని చికిత్స చేస్తారు. చికున్‌గున్యా బారిన పడిన రోగులు పుష్కలంగా నీరు, ద్రవాన్ని తాగడం మంచిది.దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించే మార్గాలుఫుల్ స్లీవ్ దుస్తులు ధరించండి.రాత్రి పడుకునేటప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచండి.దోమతెర ఉపయోగించండి. దోమల కాయిల్స్‌ను నివారించండి.




## దేశంలో 10 కోట్లు దాటిన మధుమేహుల సంఖ్య..

# శరవేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి

మధుమేహం..! ప్రపంచ సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధి ఇది..! క్రమశిక్షణ తప్పిన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లతో మనుషులు ఈ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారు. ఈ వ్యాధి హఠాత్తుగా ప్రాణాలు తీయకపోయినా చెట్టుకు చెదలు పట్టినట్లుగా మనిషి ఒంట్లో చేరి.. ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ఒక్కో అవయవాన్ని నిర్వీర్యం చేస్తూ చివరకు మరణానికి చేరువ చేస్తుంది..! అయితే, మన దేశంలో ఇది మరింత వేగంగా విస్తరిస్తున్నది..! కేవలం గత నాలుగేళ్లలోనే దేశంలో మధుమేహుల సంఖ్య 44 శాతం పెరిగిందని తాజా అధ్యయనంలో తేలింది

**13.6 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు**

దేశంలో మధుమేహం విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. 2019లో 7 కోట్లుగా ఉన్న ఆ సంఖ్య కేవలం నాలుగేండ్లలో 44 శాతం పెరిగింది. అంతేగాక ప్రస్తుతం దేశంలో ప్రీడయాబెటిక్స్ (త్వరలో మధుమేహం బారినపడే అవకాశం ఉన్నవాళ్లు) సంఖ్య కూడా భారీగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా 13.60 కోట్ల మందిలో ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. అంటే దేశం మొత్తం జనాభాలో ప్రీడయాబెటిక్స్ సంఖ్య 15.3 శాతంగా ఉన్నది.




**గోవాలో ఎక్కువగా మధుమేహుల శాతం**

ఇక రాష్ట్రాల వారీగా చూస్తే గోవాలో దయాబెటిక్ రోగుల శాతం (26.4 శాతం) ఎక్కువగా ఉన్నది. పుదుచ్చేరి (26.3 శాతం), కేరళ (25.5 శాతం) ఆ తర్వాత వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా చూస్తే దేశం మొత్తం జనాభాలో 11.4 శాతం మంది మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉన్నారు. మధుమేహుల సంఖ్య తక్కువగా ఉన్న ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు తాజా అధ్యయనం హెచ్చరికలు చేసింది. రాబోయే ఐదేళ్లలో ఆయా రాష్ట్రాల్లో షుగర్ రోగుల సంఖ్య శరవేగంగా పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.

**యూపీలో ప్రతి దయాబెటిక్ పేషెంట్‌కు నాలుగు ప్రీడయాబెటిక్ కేసులు**

ఇక గోవా, కేరళ, తమిళనాడు, చండీగఢ్‌లలో దయాబెటిస్ కేసులతో పోలిస్తే ప్రీడయాబెటిక్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. పుదుచ్చేరి, ఢిల్లీల్లో దయాబెటిక్, ప్రిడయాబెటిక్ కేసులు సమంగా ఉన్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో దయాబెటిక్ రోగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నదని పరిశోధకులు తెలిపారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో దయాబెటిక్ రోగుల సంఖ్య కేవలం 4.8 శాతంగా ఉన్నది. కానీ అక్కడి ప్రీడయాబెటిక్ కేసుల సంఖ్య మాత్రం 18 శాతానికి పైగా ఉన్నది. అంటే జాతీయ సగటు 15.3 శాతం కంటే ఇది చాలా ఎక్కువ. ఆ రాష్ట్రంలో ఒక్క దయాబెటిక్ పేషెంట్ ఉంటే.. నలుగురు ప్రీడయాబెటిక్స్ ఉన్నారన్నమాట. వీళ్లంతా దయాబెటిక్ రోగులుగా మారితే అత్యధిక షుగర్ రోగులు ఉన్న రాష్ట్రంగా యూపీ నిలుస్తుంది.

సిక్కింలో దయాబెటిక్స్, ప్రీడయాబెటిక్స్ రెండూ ఎక్కువే

మధ్యప్రదేశ్‌లో ప్రతి దయాబెటిక్ పేషెంట్‌కు ముగ్గురు ప్రీడయాబెటిక్ లక్షణాలు కలిగినవాళ్లు ఉన్నారు. సిక్కింలో దయాబెటిక్ రోగులు, ప్రీడయాబెటిక్స్ సంఖ్య రెండూ ఎక్కువగానే ఉన్నాయి. ప్రీడయాబెటిక్ అంటే శరీరంలో షుగర్ స్థాయిలు ఉండాల్సిన దానికంటే కాస్త ఎక్కువగా ఉంటాయి. కానీ టైప్-2 దయాబెటిక్‌గా పరిగణించాల్సినంత ఎక్కువగా ఉండవు. ఈ ప్రీడయాబెటిక్ లక్షణాలు ఉన్నవాళ్లు తమ జీవనశైలిని మార్చుకోకపోతే కొన్ని నెలల్లోనే దయాబెటిక్ రోగులుగా మారిపోవచ్చని, కొందరు ఆ తర్వాత కూడా ప్రీడయాబెటిక్స్‌గానే కొనసాగవచ్చని, మరికొందరు జీవనశైలిని మార్చుకుని, హెల్తీ డైట్, వ్యాయామాలతో ప్రీడయాబెటిక్ లక్షణాలను పోగొట్టుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# ఆకర్ష ఆక్సిడెంట్లు!

మేడమ్! నాలో వయసుకు మించిన వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదిస్తే యాంటీ ఆక్సిడెంట్లు సిఫారసు చేశారు. అయితే, నాకో సందేహం. సౌందర్యానికి, యాంటీ ఆక్సిడెంట్లకు సంబంధం ఉన్నదా?

మీ డాక్టర్ సలహా సరైందే. వయసు పెరిగేకొద్దీ చర్మం నిగారింపును కోల్పోతుంది. నిస్తేజం అవుతుంది. ముడతలు వచ్చేస్తాయి. ఈ మార్పును ఎవరూ ఆపలేరు. కాకపోతే, తగిన జాగ్రత్తలతో ఆ తీవ్రతను తగ్గించవచ్చు, ఆ పరిణామాన్ని కొంత మేర వాయిదా వేయవచ్చు. ఈ ప్రయత్నంలో యాంటీ ఆక్సిడెంట్స్‌దే కీలక భూమిక. చర్మం బిగుతుగా ఉండేందుకు, కళగా కనిపించేందుకు, నునుపుదేలేందుకు.. యాంటీ ఆక్సిడెంట్ల సహకారం అవసరం.

విటమిన్-ఎ, సి, ఇలలో ఇవి లభిస్తాయి. టమాట, పాలకూర, అల్లం, గ్రీన్ టీ, పుచ్చకాయ, డార్క్ చాకొలెట్ మొదలైన వాటిలో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ అపారంగా ఉంటాయి.

# బయోటిక్స్ అభయం

తిండి అరగడం కోసం, బలమైన రోగ నిరోధక వ్యవస్థ కోసం, నిలకడైన మూడ్ కోసం.. ఇంకా ఎన్నో ప్రయోజనాలు చేకూరాలంటే పొట్టకు మంచి చేసే పదార్థాల గురించి తెలుసుకోవాల్సిందే. పొట్ట లోపల ఉన్న మంచి బ్యాక్టీరియాను పెంపొందించడానికి మనం తీసుకునే ఆహారాన్ని ప్రీబయోటిక్ ఫుడ్ అంటారు. మొక్కల నుంచి లభించే ఫైబర్ పొట్టలో మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని సమకూరుస్తుంది. అలా మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ద

అరటిపండ్లు, ఉల్లిగడ్డలు, వెల్లుల్లి, జెరూసలేం ఆర్టిచోక్స్ (పొద్దు తిరుగుడు జాతికి చెందిన మొక్క), ఆస్పరాగస్ (తెలుగులో పిల్లితేగ అంటారు లిల్లీ జాతికి చెందింది), ఆపిల్, డాండీలియన్ గ్రీన్స్, ఓట్స్ మంచి ప్రీబయోటిక్ పదార్థాలు.

**ప్రొబయోటిక్స్..**


మన ఆహారంలోని కొన్ని రకాల సజీవ బ్యాక్టీరియా పొట్టలోకి వెళ్లి అక్కడున్న మంచి బ్యాక్టీరియాను కోట్లాదిగా పెంచుతుంది. ఇలాంటి పదార్థాలనే ప్రొబయోటిక్స్ అంటారు. పెరుగు, యోగర్ట్ లాంటివి పొట్టకు మేలుచేసే ప్రొబయోటిక్స్.

**పోస్ట్‌బయోటిక్స్...**

ప్రీబయోటిక్ పదార్థాల మీద ఆధారపడి ప్రొబయోటిక్స్ అభివృద్ధి చెందుతాయి. ఈ రెండిటి కలయిక వల్ల ఏర్పడే ఉప ఉత్పత్తులే పోస్ట్‌బయోటిక్స్. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నెమ్మదింపజేస్తాయి. దీనికోసం ప్రీబయోటిక్స్, ప్రొబయోటిక్స్ ఆహార పదార్థాలు రెండిటిని వేరువేరుగా తీసుకోవాలి.

**సింబయోటిక్స్..**

పొట్ట ఆరోగ్యం కోసం ఇచ్చే సప్లిమెంట్లలో ఈ పదం s



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI
PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD